మనోహరాబాద్ : కూచారంలో కేక్‌కట్ చేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్

మనోహరాబాద్ : కూచారంలో రక్తదానం చేస్తున్న యువకులు

వర్ధిల్లు వందేండ్లు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- జిల్లావ్యాప్తంగా ఘనంగా కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు
- సేవా కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

పాపన్నపేట : ఏడుపాయల వనదుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను శనివారం మెదక్ బీఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్ర దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిపిన కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, నిండు నూరేళ్లు జీవించాలన్నారు.

చరిత్రలో కేసీఆర్ పేరు నిలిచిపోతుంది

★ ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్

మనోహరాబాద్, ఫిబ్రవరి 17: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు చరిత్రలో నిలిచిపోతుందని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్ అన్నారు. కేసీఆర్ 70వ పుట్టిన రోజు సందర్భంగా మనోహరాబాద్ మండలం కూచారంలో సీఎంఆర్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దాసరి నరేశ్ ముదిరాజ్, స్థానిక నాయకుడు ఉదయ్‌రంజన్‌గౌడ్ ప్రారంభించారు. బీఆర్ఎస్ నేతలు రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబురాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం, రాష్ట్రంలో కేసీఆర్ ఎన్నో పదవులు చేపట్టి, తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణను మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

రక్తదానంలో పాల్గొన్న కేసీఆర్ మనుమడు

మండలంలోని కూచారంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కేసీఆర్ సోదరి మనుమడు అరుణ్‌తేజ్‌రావు పాల్గొని రక్తదానం చేశారు.

నార్సింగి మండలకేంద్రంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్‌లో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు

వెల్దుర్తి బస్టాండ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు

చిలిపిచెడ్‌లోకేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

కొల్చారంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

చేగుంటలోని గాంధీ చౌరస్తా వద్ద వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దశంకరంపేటలో కేక్ కట్ చేస్తున్నఎంపీపీ,ప్రజాప్రతినిధులు

శివ్వంపేటలో కేక్ కట్‌చే స్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రామాయంపేటలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

తూప్రాన్‌లో అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

నిజాంపేటలో కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ సిద్ధిరాములు, నాయకులు

రేగోడ్‌లో కేక్ తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

పక్కాగా ఉపాధి హామీ పనులు చేపట్టాలి

రేగోడ్ ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో ఎల్లయ్య

- జడ్పీ సీఈవో ఎల్లయ్య
- పెద్దశంకరంపేట, అల్లాదుర్గం, రేగోడ్ మండలాల్లో పర్యటన

రేగోడ్/ పెద్దశంకరంపేట/ అల్లాదుర్గం, ఫిబ్రవరి 17 : ఎంపీడీవో కార్యాలయాన్ని జడ్పీ సీఈవో ఎల్లయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారని జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తెలిపారు. పలు రిజిస్టర్లను పరిశీలించారని, ఉపాధిహామీ సిబ్బందితో మాట్లాడి గ్రామాల్లో జరిగే పనుల గురించి ఆరా తీశారని తెలిపారు. ఆయన వెంట ఏపీడీ రామాంజనేయులు, కార్యాలయ సిబ్బంది అకౌంటెంట్ రవీందర్, కేశయ్య, వెంకట్ ఉన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య రావొద్దు

పెద్దశంకరంపేట మండలంలో రానున్న వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో ఎల్లయ్య అన్నారు. ఎంపీపీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఆయనతో డిప్యూటీ సీఈవో రంగాచారి, ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీడీవో రఫీకున్నీసా, ఎంపీవో విఠల్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయం చేసుకోవాలి

అల్లాదుర్గం ఎంపీడీవో కార్యాలయాన్ని జడ్పీసీఈవో ఎల్లయ్య తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమావేశమై సమన్వయంతో పని చేసుకోవాలని సూచించారు.

మహాశివరాత్రికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఏడుపాయల వనదుర్గా ఆలయంలో అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ అనిల్ కుమార్

- దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్
- ఏడుపాయల ఆలయంలో పూజలు

పాపన్నపేట, ఫిబ్రవరి 17: మహా శివరాత్రి సందర్భంగా ఏడుపాయల ఆలయం వద్ద నిర్వహించనున్న జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన ఏడుపాయల ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆలయ పరిసరాలను శుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. వృద్ధులు, నడవలేనివారికి ఇబ్బంది కలుగకుండా పార్కింగ్ నుంచి రాజగోపురం వరకు బ్యాటరీ ఆటోలు ఏర్పాటు చేస్తామన్నారు. నెలాఖరులోగా ఏర్పాట్లు పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు. ఆయనతో ఈఈ మల్లికార్జున్, ఆర్డీవో రాజేశ్వర్, ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి, ధర్మకర్తలు వెంకటేశం, మనోహర్, మోహన్‌రావు, మాజీ చైర్మన్ నర్సింహులుగుప్తా, నర్సింహాగౌడ్, ప్రభాకర్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాంపూర్‌లో ఐలమ్మ విగ్రహావిష్కరణ

రాంపూర్‌లో ఐలమ్మ విగ్రహాన్ని అవిష్కరిస్తున్న కాంగ్రెస్ నేత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్

చేగుంట, ఫిబ్రవరి 17: తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ దుబ్బాక ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రాంపూర్ మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్ సహకారంతో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. మండలంలోని కొండపూర్(బీ) లక్ష్మీ నర్సింహాస్వామి దేవాలయంలో పూజలు చేశారు. బోనాల్, ఇబ్రహీంపూర్, రుక్మాపూర్, కరీంనగర్, రాంపూర్, మక్కరాజిపేట్, చందాయిపేట్, వడియారం, చేగుంట గ్రామాల్లో రూ.2కోట్లు, ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ. 3.10కోట్లతో సీసీరోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహిపాల్, నేతలు నవీన్, శ్రీకాంత్, కనకయ్య, సాయికుమార్‌గౌడ్, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి 'పోస్టల్' బీమా

రామాయంపేట, ఫిబ్రవరి 17: బాధిత కుటుంబానికి పోస్టల్ శాఖ మెదక్ డివిజన్ సూపరింటెండెంట్ శ్రీహరి రూ.10లక్షల బీమా చెక్కును శనివారం అందజేశారు. మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఇబ్రహీం మూడు నెలల క్రితం ప్రమాదంలో మృతి చెందాడు. ఇబ్రహీం బతికున్నప్పుడు తనపేరిట రూ.399తో ప్రమాద బీమా పాలసీచేశారు. మరణానంతరం నామినికి పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో రూ.10 లక్షల చెక్కు అందజేశారు. పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో అరుదైన బీమా పాలసీలు ఉన్నాయని, ప్రజలు పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీహరి తెలిపారు. పాలసీ చేసుకుంటే పోస్టల్‌శాఖ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పోస్టల్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ భాస్కర్ నాయక్, మెదక్ బ్రాంచ్ మేనేజర్ శరత్, సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, సిబ్బంది ఉన్నారు.

రాంపూర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

కొల్చారం, ఫిబ్రవరి 17: మండలంలోని రాంపూర్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ శాఖ సంయుక్తంగా న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. మహిళా చట్టాలను రజీమున్నీసా బేగం వివరించారు. మహిళల రక్షణకు పోలీ సుశాఖ చేపడుతున్న చర్యలు, షీటీం కార్యక్రమాలను ఎస్సై మహ్మద్‌గౌస్ వివరించారు.

ఆపద సమయాల్లో సమయస్ఫూర్తి ప్రదర్శించాలి

★ అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 17: ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు సమయస్ఫూర్తి ప్రదర్శిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విపత్తు నిర్వహణ సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఆర్‌డీఎస్పీ రంగానాయక్, ప్రిన్సిపాల్ గణపతి, అధ్యాపకులు యాదగిరి, వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో బాధ్యతగా వ్యవహరించాలి

★ ఎస్పీ బాలస్వామి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి17: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ బాలస్వామి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పెండింగ్ కేసులపై నెలవారి సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి, ఏయే అంశాలు క్రోడీకరించాలో వివరించారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని విధులు నిర్వహించాలని సూచించారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

ఖడ్గం యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు కొల్చారం మండలం కొంగోడు జడ్పీహెచ్ ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. - కొల్చారం, ఫిబ్రవరి 17

టీఎన్జీవో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షిషా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957-All

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886-All

LAND FOR SALE

★ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్ దగ్గర జగదేవ్‌పూర్ రోడ్‌కి 0.4 Km.లో 30 గుంటల Land అమ్మకమునకు కలదు. 1 గుంటకి 3 లక్షల 50 వేలు. Ph: 8897542838.
NT-505

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉద్యోగులు సంఘటితంగా ఉండాలి

మాట్లాడుతున్న టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవీప్రసాద్

మెదక్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): ఉద్యోగులు సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శనివారం టీఎన్జీవో భవన్‌లో జిల్లా సంఘం అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యోగుల చేయూతతో జిల్లా అన్ని రంగాల్లో సుకుపోతున్నదన్నారు. ప్రతి సమస్యనూ పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవీప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే టీఎన్జీవో లక్ష్యమన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్ కోరారు. అనంతరం టీఎన్జీవో డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్ రావు, సీడీపీవో స్వరూప, ఏబీసీ డబ్ల్యూవో నాగరాజూగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత కక్షతోనే ఆపరేటర్ హత్య

- మెదక్ రూరల్ సీఐ కేశవులు
- ముగ్గురు నిందితుల రిమాండ్

మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న మెదక్ రూరల్ సీఐ కేశవులు

కొల్చారం, ఫిబ్రవరి 17: వ్యక్తిగత కక్షతోనే అంసాన్‌పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్‌ను హత్య చేసిన ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు మెదక్ రూరల్ సీఐ కేశవులు తెలిపారు. మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం వివరాలు తెలిపారు. కొల్చారం మండలం అంసాన్‌పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన కట్కూరి నరేశ్(35) ఆపరేటర్ ఈ నెల 13న హత్యకు గురయ్యాడు. హత్యపై పోలీసులు విచారించగా, ఉప్పులింగాపూర్‌కు చెందిన లింగంగారి పౌల్‌కు మృతుడు నరేశ్‌కు బైక్ విషయంలో గొడవ జరిగింది. నరేశ్ తరుచూ ఇంటికి వచ్చి తన భార్యకు అసభ్యకరంగా సైగలు చేసేవాడని పౌల్ కక్ష పెంచుకున్నాడు. దీంతో నరేశ్‌ను చంపాలని, వారం రోజుల క్రితం స్నేహితులు మర్కంటి స్వామి, ప్రశాంత్‌కు మద్యం తాగించి నరేశ్‌తో ఉన్న గొడవ గురించి పౌల్ చెప్పాడు. దీంతో నరేశ్ హత్యకు పథకం వేశారు. ఈ నెల 13న నరేశ్ డ్యూటీకి వెళ్లగా పౌలు, ప్రశాంత్, స్వామి ముగ్గురు స్కూటీపై సబ్‌స్టేషన్‌కు వచ్చారు. ఎవరూ లేనిది చూసి ఇనుపరాడ్‌తో నరేశ్ తలపై కొట్టారు. దీంతో నరేశ్ కింద పడగానే తాడును మెడకు చుట్టి చంపేశారు. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో కొల్చారం ఎస్సై మహ్మద్‌గౌస్, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి రవాణాకు అనుమతి తప్పనిసరి

★ కలెక్టర్ రాజర్షి షా

మెదక్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ) : పట్టా భూమిలో మట్టి రవాణాకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మట్టి అవసరం ఉన్న వ్యక్తులు జిల్లా మైనింగ్ కార్యాలయంలో సంప్రదించాలని అనుమతి తీసుకోవాలని సూచించారు. జీవో నెంబర్ 48 ఇండస్ట్రీస్, కామర్స్ శాఖ ద్వారా ప్రభుత్వం మట్టి, కంకర మొదలగు వాటికి ఉపసంచాలకుడు, గనులు, భూగర్భశాఖ రీజియన్ల వారీగా అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు. మట్టి తరలింపునకు పట్టా పాస్‌బుక్, ప్రదేశం మ్యాప్, ఆధార్, పాన్‌కార్డు, సదరు వ్యక్తి ఫొటో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి రుసుం చెల్లించాలన్నారు.

మొరం కోసం అనుమతి తీసుకోవాలి

కొల్చారం, ఫిబ్రవరి 17: రైతులు పట్టా భూముల్లో మొరం తీసుకొనేందుకు తాత్కాలిక అనుమతి తీసుకోవాలని తహసీల్దార్ మహ్మద్ గఫార్‌మియా తెలిపారు.

పోడు భూముల్లో చెట్లను తొలిగించిన వారిపై కేసులు

పాపన్నపేట, ఫిబ్రవరి 17 : పోడు భూముల్లో చెట్లు తొలిగించినవారిపై కేసులు నమోదు చేసినట్లు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. ఆర్డీవో రాజేశ్వర్ ఎదుట 14 మందిని శనివారం బైండోవర్ చేసినట్లు తెలిపారు. నామాపూర్, అన్నారం, చిత్రియాల్‌లోని పోడు భూములను అక్రమంగా సాగు చేస్తున్నట్లు 14 మందిని గుర్తించి కేసు నమోదు చేశామన్నారు. నామాపురంలో 3, చంద్రుతండాలో 2, చిత్రియాల్‌లో 8, అన్నారంలో ఒకరిని అదుపులోకి తీసుకున్నామని వివరించారు.